ఎడిటర్ :
మంచె శరత్ చంద్ర

సంపుటి : 13
సంచిక : 325

పేజీలు : 5 వెల రూ. 2/-

ఆదివారం
05 ఏప్రిల్ 2026

PUBLISHED FROM :
HYDERABAD

AM న్యూస్
ప్రతిదినం ప్రత్యేకం
www.amnews7.com

## నగర మౌలిక సదుపాయాల్లో ప్రభుత్వం విఫలం

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- అసంపూర్తిగా నాలా పూడికతీత పనులపై విమర్శలు

2 లో



# బాసర మాస్టర్ ప్లాన్‌కు సిఎం రేవంత్ ఓకే

- రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి
- ఆధ్యాత్మికత ఉట్టిపడేలా నిర్మాణాలు
- 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన
- అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షించిన రేవంత్ రెడ్డి

2 లో



## దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు

- సీట్లు కోల్పోతామన్న వాదనలో అర్థం లేదు
- కేరళ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ

2 లో



## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

- రేవంత్ ఆదేశాలతోనే దాడికి వ్యూహం
- తీవ్రంగా ఖండించిన హరీష్ రావు

2 లో



# అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

- చకచకా పనులు సాగి తీరాల్సిందే
- అధికారులు, కాంట్రాక్ట్ సంస్థలకు ఆదేశం
- అమరావతి చరిత్రలో అందరూ భాగస్వాములే
- నిర్మాణ పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**ఏఎం న్యూస్, అమరావతి,ఏప్రిల్4:**
రాజధాని అమరావతి పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరుపై ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి నిర్మాణాలు పూర్తి చేసి తీరాల్సిందే అని ఆదేశాలు జారీ చేశారు. రాజధాని నిర్మాణ పనులపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాణాలు చేస్తున్న కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, పలువురు అధికారులపై ఆయన సీరియస్ అయ్యారు. అలాగే రాజధాని అమరావతి నిర్మాణ ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపైనా సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థల తీరును తప్పుపట్టారు. నిర్మాణ సామగ్రికి రక్షణ కల్పించే బాధ్యత కాంట్రాక్ట్ సంస్థలకు లేదా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాంట్రాక్ట్ సంస్థల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వంపై విమర్శలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఘటన తర్వాత కూడా కాంట్రాక్ట్ సంస్థలు, అధికారులు సరిగా స్పందించలేదని మండిపడ్డారు. రాజధాని నిర్మాణానికి ఇసుక, గ్రావెల్ సరఫరాలో ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆజ్ఞాపించారు. ఇసుక, గ్రావెల్ కొరతతో నిర్మాణ పనుల్లో జాప్యం జరగకూడదని సీఎం చంద్రబాబు చెప్పారు. అయితే, కృష్ణాజిల్లా అటవీ శాఖ అధికారుల వల్లే గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. అటవీ అధికారులతోనే అసలు సమస్య వస్తోందన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జిల్లా అటవీశాఖ అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధానికి అవసరమైన ఇసుక, గ్రావెల్ గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని ఆదేశించారు. మెటీరియల్ సరఫరాలో ఎవరి ఒత్తిళ్లకూ లొంగొద్దని హుకుం జారీ చేశారు. ఎవరైనా ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి అంశాన్నీ వక్రీకరించేలా కొందరు రాజకీయాలు చేస్తున్నారని.. ఇలాంటి పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలి కదా? అంటూ సున్నితంగా హెచ్చరించారు. రగరాని ఘటనలు జరిగితే వెంటనే అలర్ట్ చేయాల్సిన బాధ్యత లేదా? అంటూ కాంట్రాక్ట్ సంస్థలను చంద్రబాబు ప్రశ్నించారు. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారన్నారు. నిర్మాణ సంస్థలు సమర్థులైన ప్రాజెక్ట్ మేనేజర్లను నియమించుకోవాలన్నారు. అలా చేయకుంటే ఆ ప్రభావం ప్రభుత్వంపై పడుతుందన్నారు సీఎం. ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించమని సీఎం చంద్రబాబు వారికి తేల్చి చెప్పారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ స్థలంలో సుమారు 20 వేల మంది మిగతా 2లో..



# బాసర మాస్టర్ ప్లాన్‌కు సీఎం రేవంత్ ఓకే

ఏఎం న్యూస్, హైదరాబాద్,ఏప్రిల్4:
బాసర ఆలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించింది. సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల 6న బాసర సరస్వతి ఆలయం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సుమారు రూ.225 కోట్ల వ్యయంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించి సమగ్ర మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధం కాగా, ఆలయాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని సీఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రహదారులు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఆలయ పరిసరాల్లో పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ఈవీ వాహనాలనే అనుమతించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ఆలయ పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నియంత్ర ణలు ఉండాలని సీఎం పేర్కొన్నారు. భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, ఆలయాన్ని అభివృద్ధి చేసే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశంచేశారు. బాసర ఆలయ అభివృద్ధిపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర ఆలయ అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను సీఎంకు అధికారులు వివరించారు. మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం. ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భక్తుల విశ్వాసాలను గౌరవిస్తూ, శాస్త్ర ప్రకారం ఆలయ అభివృద్ధి ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలను, రద్దీని దృష్టిలో ఉంచుకుని విశాలమైన రోడ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆలయ పరిసరాల్లో ఈవీ వాహనాలను మాత్రమే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఆలయ పవిత్రతకు భంగం కలగకుండా నిబంధనలు కఠినతరం చేయాలని ఆదేశించారు. తిరుమల తరహాలో అన్ని ఆలయాల పరిసరాల్లో ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు జరగకుండా నిబంధనలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశానికి మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంతరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ నెల 6న బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. రూ.225 కోట్లతో ఆలయ అభివృద్ధి పనులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగదు


ఏఎం న్యూస్, తిరువనంతపురం,ఏప్రిల్4:
జనాభా నియంత్రణతో దక్షిణాది రాష్ట్రాలు లోక్‌సభ స్థానాలు కోల్పోతాయంటూ చేస్తున్న వాదనల్లో నిజం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. కొందరు కావాలనే ఈ వాదనను తెరపైకి తెచ్చారని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ అధికారంలోకి వస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎల్డీఎఫ్ ఉద్వాసనకు కౌంట్‌డౌన్ మొదలైందని చెప్పారు. తిరువళ్లలో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడుతూ, కేరళ అభివృద్ధిపై కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమి ఎన్నడూ దృష్టి పెట్టలేదని, 2004-2014 మధ్య కేరళ అభివృద్ధికి అప్పటి కేంద్రంలోని యూపీఏ ప్రభుత్వం కేటాయించిన మొత్తం కంటే తమ ప్రభుత్వం ఎక్కువ కేటాయించిందని చెప్పారు. 'ఇంతకుముందు కూడా ఇక్కడకు వచ్చాను. కానీ ఈసారి అన్నివైపుల నుంచి మార్పు కోరుతున్న బలమైన సంకేతాలు కనిపిస్తున్నాయి. కేరళలో అతిపెద్ద మార్పు రాబోతోంది. తొలిసారి బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం కేరళలో అధికారంలోకి రాబోతోంది' అని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఎల్డీఎఫ్-యూడీఎఫ్ ప్రభుత్వాలు ఎప్పుడూ ఈ ప్రాంతం గురించి పట్టించుకోలేదని, రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని, చాలా ఏళ్లుగా ఒక్క ప్రధాన బ్రిడ్జి కూడా నిర్మించ లేదని, మెడికల్ కాలేజీ పరిస్థితి దయనీయంగా ఉందని విమర్శించారు. కనీస మౌలిక సదుపాయాలు లేకుండా జీవన ప్రమాణాలు ఏ స్థాయిలో ఉంటాయనేది ఎవరైనా ఊహించవచ్చని అన్నారు. ఎన్డీయే విధానాలతో ప్రతి ఒక్క వర్గానికి, ముఖ్యంగా మహిళలు ఎంతో లబ్ది పొందుతున్నారని ప్రధాని అన్నారు. వలస కార్మికులకు ఉద్యోగాలు కల్పన కేరళలో అతిపెద్ద సమస్యగా ఉందని, బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్ని సమస్యలను పరిష్కరిస్తామని, ఇది మోదీ ఇచ్చే హామీ అని ప్రధాని భరోసా ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాలు, గోవా తరహాలోనే కేరళను అభివృద్ధి చేస్తామని అన్నారు. శబరి రైల్వే ప్రాజెక్టు నిలిచిపోవడానికి ఎల్‌డీఎఫ్ కారణమని విమర్శించారు. బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులూ తొలగిపోతాయని భరోసా ఇచ్చారు. తమ పార్టీ అధికారంలోకి వస్తే ఈశాన్య రాష్ట్రాల్లో మాదిరిగా అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ ఆయన.. పశ్చిమాసియా అంశంపై భయాన్ని సృష్టించే వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు. కేరళలో శబరిమల రైల్వే ప్రాజెక్టు కొత్త అవకాశాలను తీసుకురాగలదని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇది శబరిమలకు ప్రత్యక్ష అనుసంధానాన్ని మెరుగుపరుస్తుందని.. స్థానిక వ్యాపారాలకు కొత్త ఊపునిస్తుందని చెప్పారు. యువతకు కొత్త ఉపాధి మార్గాలను తెరుస్తుందని వివరించారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును అసంపూర్తిగా వదిలేసిందని విమర్శించారు. భాజపా డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇలాంటి అడ్డంకులన్నీ తొలగిపోతాయన్నారు.కాగా, కేరళ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న ఒకే విడతలో జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.

## కెసిఆర్ క్యాంప్ కార్యాలయంపై దాడి

ఏఎం న్యూస్, హైదరాబాద్,ఏప్రిల్4:
ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యం పై సీఎం చేయించిన దాడి అని ఆరోపించారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటని అన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదంటూ ప్రశ్నించారు. ఒకవైపు ' హేట్ స్పీచ్ బిల్ ' పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ, మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అంటూ నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యమని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా? అని అన్నారు . సీఎం, మంత్రులు ఇతర రాష్టాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారని విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే, ఇక్కడ పాలనను ఎవరు చూస్తారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అంటూ అనుమానం వ్యక్తం చేశారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, నిర్బంధాలకు, దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు, బెదరదని స్పష్టం చేశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌ను అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటమని వివరించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీకి డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.

## అమరావతి నిర్మాణంలో జాప్యం సహించను

(మొదటి పేజీ తరువాయి)



కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారు. ప్రతి నిర్మాణ సంస్థ ఎంత మేరకు పనులు పూర్తి చేసింది, టార్గెట్లను ఎంతవరకు సాధించింది అనే విషయాలపై పనుల వారీగా ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కార్మికుల సంఖ్య, యంత్రాల వినియోగం వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ చేపట్టారు. వారం, నెలవారీ టార్గెట్‌లు నిర్దేశిరచుకుని పనులు పూర్తి చేయాలని అధికారులు, సంస్థల ప్రతినిధులకు ముఖ్యమంత్రి సూచించారు. వర్షాకాలం ముందు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు తమ లక్ష్యాలను సీఎంకు వివరించారు. రాజధాని నిర్మాణాన్ని కేవలం కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దని.. ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములవుతున్నట్టే అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. 'నిర్మాణ సంస్థలుగా మీరు ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు... కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపించాల్సింది మీరే. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్ఠను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్దేశిరచిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ పెంచుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఈ సమీక్షకు మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, రాజధాని నిర్మాణ పనులు చేపట్టిన వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. ప్రస్తుతం రాజధాని ప్రాంతంలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయి. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌తో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణం వేగంగా జరుగుతోంది. వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన, రద్దు చేసిన పనుల సంబంధిత వివాదాలు, సమస్యలను పరిష్కరించి సీఆర్డీఏ మళ్లీ పనులను చేపట్టింది. నాటికి నేటికి నిర్మాణ వ్యయం పెరగడం వంటి సవాళ్లను అధిగమించి టెండర్లు పూర్తి చేసి పనులను అప్పగించింది సీఆర్డీఏ.

## పొంగులేటి మైనింగ్ స్కామ్ దృష్టి మళ్లింపు

### అందుకే తనపై సిఐడి విచారణ

### హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్4:
ఇటీవల హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీసు విధులకు భంగం కలిగించడం, రెచ్చగొట్టే వాఖ్యలు చేసిన కేసులో.. కౌశిక్ రెడ్డి శనివారం సీఐడీ అధికారుల ఎదుట హాజరయ్యారు. విచారణ అనంతరం ప్రభుత్వం, పోలీసులపై పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. తనను, తన కుటుంబాన్ని రాజకీయంగా వేధించడానికి ఈ విచారణలు జరుపుతున్నారని ఆరోపించారు. సీఐడీ కార్యాలయం వెలుపల మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆయన, ప్రస్తుత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'నేను అనని మాటలు అన్నట్లుగా చిత్రీకరిస్తున్నారు. పొంగులేటి మైనింగ్ స్కామ్ నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే నాపై ఎథిక్స్ కమిటీ వేశారు. ప్రజల పక్షాన పోరాడటానికి నేను దేనికైనా సిద్ధం. హుజూరాబాద్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. కరీంనగర్ జిల్లా చెత్తనంతా తెచ్చి హుజూరాబాద్‌లో వేస్తే ఊరుకోం. ఆ డంపింగ్ యార్డ్ కరోనా కంటే ప్రమాదం. ఈ విషయంలో నేను చేస్తున్న పోరాటాన్ని అణచివేయడానికి విచారణ పేరుతో అడ్డుకుంటున్నారు. ఈ నెల 7వ తేదీన హుజూరాబాద్‌లో దీక్షకు కూర్చుంటా. నేను మత మార్పిడిలపై వ్యాఖ్యలు చేసినట్లు నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని అన్నారు.

## అమరావతి పేరుతో ప్రజలపై భారం

**భారం కాకూడదన్నదే జగన్ ఆలోచన**
**చంద్రబాబు పదేపదే అబద్దాలతో మోసం**
**వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి**

అమరావతి,ఏప్రిల్4:
అమరావతిపై ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. చంద్రబాబు పదేపదే చెప్పిన అబద్దాలే చెబుతున్నారని విమర్శించారు. అమరావతి రాజధాని అంశంపై తాడేపల్లిలో సజ్జల రామకృష్ణారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. 'వికేంద్రీకరణను మూడు ముక్కలాట అని ఎగతాళి చేశారు. ఇన్నాళ్లు అమరావతికి చట్టబద్ధత లేదా? ఇప్పటికే రాష్ట్రంపై చంద్రబాబు మోయలేని భారం మోపారు. అమరావతిని పూనకం వచ్చినట్లు రీస్టార్ట్ చేశారు. రాజధానిని పేకముక్కలతో పోల్చి వెటకారాలాడారు. ప్రజలపై భారంలేని గ్రోత్ ఇంజిన్ కావాలన్నది జగన్ ప్రతిపాదన. రాజధాని గురించి తొలుత ఆలోచన చేసినప్పుడు ప్రభుత్వ భూమి 30వేల ఎకరాలు ఉండాలన్నారు. సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చేవారికి అందుబాటులో ఉండాలన్నది అప్పుడు ఆయన ఆలోచన. దీనికోసం చేసే ప్రయత్నం ప్రభుత్వం మీద బరువు కాకూడదన్నది జగన్ ఆలోచన. దాన్ని దృష్టిలో పెట్టుకునే 30 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నచోట రాజధాని పెట్టమన్నారు. చంద్రబాబు 2019లో దిగిపోయే నాటికి రాజధాని ప్రాంతంలో దారుణమైన దోపిడీ, అవినీతి జరిగింది' అన్నారు. మా ప్రభుత్వంలో ఆ వ్యవహారాలన్నీ వెలుగులోకి వచ్చాయి. ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేయడం అన్నది చంద్రబాబుకు అలవాటు. ఎన్ని విధాల పిండుకుని సంపాదించాలో చంద్రబాబుకు తెలుసు. అవసరంలేని, ఎక్కడాలేని రేట్లు పెట్టి, అందమైన పేర్లతో కాంట్రాక్టులు ఇచ్చి, దోపిడీ చేస్తున్నారు. మోటారు పెట్టి నీటిని తోడినట్టు, ప్రజల సొమ్మును రాజధాని పేరుమీద లాగేస్తున్నారు' అని అన్నారు. ఏపీలో చంద్రబాబు పట్టించుకోని సిటీలు ఎన్నో ఉన్నాయి. పార్లమెంట్ సాక్షిగా రేణుకా చౌదరి కమ్మరావతి అన్నారు. అమరావతిపై కుల ముద్ర వేయబోయారు. రేణుకాచౌదరి వ్యాఖ్యలను టీడీపీ ఎంపీలు ఎందుకు ఖండించలేదు. రేణుకా చౌదరి అన్న మాటలకు నారా లోకేష్ చప్పట్లు కొట్టారు. రాజధాని నిర్మాణ ఖర్చు ప్రజల మీద పడకూడదన్నదే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచన. రాజధాని ప్రాంతంలో చంద్రబాబు సొంత ఇల్లు కట్టుకోలేదు. వైఎస్ జగన్ ఇల్లు, పార్టీ కేంద్ర కార్యాలయం ఇక్కడే కట్టుకున్నారు' అని సజ్జల రామకృష్ణారెడ్డి చెప్పారు. చంద్రబాబు అండ్ కో దోపిడీ కోసమే అమరావతిని వాడుకుంటున్నాని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'మేము అమరావతిపై కులముద్ర వేయలేదు. రూ.2 లక్షల కోట్ల అప్పులతో సాధ్యంకాని అమరావతిపై... సంబరాలు చేయాలని ఇతర ప్రాంతాలకు చెప్పడం అన్యాయం. అమరావతి సంబరాల పిలుపును ప్రజలు తిరస్కరించారు. అధికారులకు, ఉద్యోగులకు ఆదేశాలు ఇచ్చినా పట్టించుకోలేదు.మట్టి, నీళ్లు ఇచ్చి నెత్తిమీద చేయిపెట్టారని ప్రధాని మోదీని చంద్రబాబే అన్నారు. అమరావతికి కులం రంగును పులిమింది చంద్రబాబే. అమరావతిలో అవినీతిని మేం ప్రశ్నిస్తున్నాం. నేలమీద నిలబడి ఆలోచించాలని జగన్ సలహా ఇచ్చారు. అది చేయకుండా ఎదురుదాడి చేస్తున్నారు. పార్లమెంటు అధికారాలు, చట్టాల తయారీ మీద చంద్రబాబువి అవగాహనలేని మాటలు. ఇన్నాళ్లు ముఖ్యమంత్రిగా ఆయన ఎలా పనిచేశారో కూడా అర్థం కావడంలేదు' అని చెప్పారు. అమరావతి బాండ్లను తన ఘనతగా చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. 'అప్పట్లో 8 శాతం వడ్డీకి రుణాలు వస్తుంటే, చంద్రబాబు 10.3 శాతం వడ్డీకి తెచ్చారు. దీన్ని కూడా ఘనంగా చెప్పుకోవడానికి సిగ్గుచేటు కాదా? అప్పు భరించేది, చెల్లించాల్సింది ప్రజలే. అమరావతి ప్రజలు కూడా ఈ అప్పులు భారాన్ని మోయాలి. అమరావతి ఇప్పట్లో కాదని చంద్రబాబే చెప్తున్నారు. 2043 అని చెప్తున్నారంటే దాని అర్థం అదే. అప్పటి వరకూ అమరావతి పేరుతో దోపిడీ చేయాలన్నది చంద్రబాబు ఎ÷-లాన్. తన అవినీతిని అందమైన కథల ద్వారా ప్రజలకు కన్విన్స్ చేయాలనుకుంటున్నారు.తన దోపిడీ, అవినీతి కోసమే అమరావతిని చంద్రబాబుగా రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఎన్ని కాంట్రాక్టులు అయితే, అంత డబ్బు సంపాదించవచ్చన్నది చంద్రబాబు ఆలోచన. చంద్రబాబు అబద్దాలకు ఆణిముత్యం. చంద్రబాబు చెప్తున్నదానికీ, జగన్ చెప్తున్నదానికీ మధ్య వ్యత్యాసాన్ని, నిజానిజాలపై ప్రజలు ఆలోచన చేయాలి. జగన్ చెప్పిన దాంట్లో వాస్తవికతను కనిపిస్తుంది. చంద్రబాబు ప్రణాళికతో అసలు రాజధాని వస్తుందా?' అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇచ్చే నగరం, సజీవనగరంగా, అప్పుల భారం లేని విధంగా, సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టుగా అమరావతి ఎప్పుడు మారుతుంది? ఈ తరహా నగరం ఇప్పుడు కాదని చంద్రబాబే చెప్తున్నారు. ప్రభుత్వం చేసే అప్పుల ద్వారా రాజధాని కడితే ప్రభుత్వానికి ట్యాక్స్‌లు వస్తాయని అసంబద్ధమైన వాదనలు చేస్తున్నారు. అప్పుల ద్వారా నిర్మాణాలు, పైగా కంపెనీలకు జీఎస్టీ రాయితీలు. రూపాయి ఖర్చు చేసి, 10 పైసలు ఆదాయాన్ని, ఆదాయం అంటారా? అని అన్నారు. ఆ పది పైసలు కూడా కాంట్రాక్టర్లకు రాయితీలకు పోతుంది. అసలు చంద్రబాబు ఏ ఎకనామిక్స్ చదివాడో అర్థం కావడంలేదు. ఇంతచేసి చంద్రబాబు కట్టేది 7 బిల్డింగులు. అమరావతిలో 99 పైసలకు ఎందుకు భూములు ఇవ్వడంలేదు? అమరావతిలో ప్రభుత్వానికి వచ్చే భూములు ఎప్పుడు అమ్ముతారు? హైదరాబాద్‌లో ఉన్నంత రేటు రావడానికి ఎంత సమయం పడుతుంది? చంద్రబాబువి ప్రజలను మోసం చేసే మాటలే' అని అన్నారు.

## నగర మౌలిక సదుపాయాల్లో ప్రభుత్వం విఫలం


ఏ ఎం న్యూస్ ఓయూ:



నగరంలో మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నగరంలో ఎక్కడ చూసినా స్థానిక సమస్యలు పేరుకుపోయాయని, ఈ విషయంలో జిహెచ్‌ఎంసి అధికారులు కూడా తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. శనివారం సాయంత్రం సికింద్రాబాద్ నియోజకవర్గంలోని లాలాపేట్ కీర్తి టవర్స్‌లో ఓపెన్ జిమ్‌ను ప్రారంభించిన అనంతరం, లాలాపేట్ డివిజన్‌లోని శ్రీ కీర్తి టవర్స్, లక్ష్మీనగర్, శాంతి ఎంక్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని బస్తీలు, కాలనీల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తెలిపారు. జలమండలి అధికారులు వెంటనే స్పందించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. నగరంలో నీటి ఎద్దడి తీవ్ర స్థాయికి చేరిందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా, నగరంలో నాలాల పూడికతీత పనులు అసంపూర్తిగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. వర్షాకాలం ముందే ఈ పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తిక చంద్రారెడ్డి, తార్నాక డివిజన్ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు భరత్ గౌడ్, నాయకులు నాగేశ్వర్ రెడ్డి, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, బిక్షపతి యాదవ్, శ్రీనివాస్ చారి, ఘర్షమోహన్, అనిత, వీరన్న, కొన్నే సంపత్ పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో 3,94,000/- రూపాయల ముఖ్యమంత్రి సహాయనిది అందజేసిన బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :




కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ శనివారం అందజేశారు. ఫతేనగర్ కి చెందిన మొహమ్మద్ సబ్బజ్ ఖాన్, బాలనగర్ డివిజన్ కి చెందిన పూర వీరేశం గౌడ్, మూసాపెట్ డివిజన్ కి చెందిన పందులోలు స్వాతి, కూకట్పల్లి కి చెందిన ులకపు వినయ్ , బాలనగర్ డివిజన్ కి చెందిన తన్నీరు అంజయ్య, మూసాపేట్ డివిజన్ కి చెందిన మొహమ్మద్ సిరాజ్ , బాలనగర్ డివిజన్ కి చెందిన కాసుల ప్రమీల లకు దాదాపు మూడు లక్షల 94 వేల రూపాయల చెక్కులు మంజూరైనవి. కూకట్పల్లి టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ శనివారం రోజున శ్రీ హేమ దుర్గా భవన్ లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ కి, బాధిత కుటుంబాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మయ్య, గాలి బాలాజీ, పుష్ప రెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్ , గంధం రాజు ,పులి శివకుమార్ గౌడ్ ,గోపాల్ చౌదరి, రంగమోహన్ ,అక్బర్ ,ప్రసన్నకుమార్, మధు, మహేందర్, కలికోట బాలరాజు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

## సంజీవరావు పుట్టినరోజు వేడుకలు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సంజీవరావు జన్మదిన వేడుకలు శనివారం కూకట్పల్లి ప్రకాష్ నగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈవేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. నిరంతరం పార్టీ కోసం కష్టపడి పని చేయాలని ఈ సందర్భంగా రమేష్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని సంజీవరాజ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# భారీ ఉగ్రకుట్రను భగ్నం చేసిన పోలీసులు

### కుట్రదారులు నలుగురి అరెస్ట్

న్యూఢిల్లీ,ఏప్రిల్4:
దేశంలో భారీ పేలుళ్ల ఉగ్రకుట్రను ఉత్తర్ ప్రదేశ్ పోలీసులు భగ్నం చేశారు. పేలుళ్లకు ప్రణాళికలు రచించిన నలుగురిని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద నిరోధక దళం(ఏటీఎస్) అరెస్టు చేసింది. నిందితులకు పాక్ ఉగ్ర సంస్థలతో సంబంధాలు ఉన్నట్లు విచారణలో తేలింది. నలుగురు నిందితులను సాకిబ్ అలియాస్ డెవిల్, వికాస్ గెహ్లోవత్ అలియాస్ రౌనక్, లోకేశ్ అలియాస్ పాఎ÷-లా పండిట్ అలియాస్ బాబు అలియాస్ సంజు, అర్బాబ్‌గా గుర్తించారు. పాకిస్థాన్ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు వీరంతా పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వీరంతా దేశవ్యాప్తంగా పేలుళ్లకు ప్లాన్ చేసినట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులు టెలిగ్రామ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పాకిస్థాన్ తీవ్రవాద గ్రూపులతో సంబంధాలు కలిగి ఉన్నట్లు విచారణలో ఏటీఎస్ పోలీసులు గుర్తించారు. ప్రధాన నిందితుడు మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ డెవిల్ అని తెలిపారు. మిగిలిన ముగ్గురితో కలిసి దేశంలో అతను పేలుళ్లకు ఎ÷-లాన్ చేసినట్లు వెల్లడించారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వేస్టేషన్ వద్ద పేలుడుకు కుట్ర పన్నుతుండగా పక్కా సమాచారంతో ఘటనా స్థలానికి వెళ్లి వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిపై వివిధ చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుల నుంచి పేలుడు పదార్థాలు, ఏడు స్మార్ట్ ఫోన్లు, 24 కరపత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ నిందితులు కొన్ని ప్రదేశాల్లో చిన్నపాటి పేలుళ్లకు పాల్పడ్డారని.. దాన్ని వీడియో తీసి ఉగ్రసంస్థలకు పంపారని పోలీసులు తెలిపారు. దాని ద్వారా ఉగ్రసంస్థల నుంచి నిధులు సేకరించారని పేర్కొన్నారు. వీరంతా సోషల్ మీడియాను ఉపయోగించి యువతను తీవ్రవాదం వైపు ఆకర్షించే ప్రయత్నం చేశారన్నారు. రైల్వే సిగ్నల్స్, గ్యాస్ సిలిండర్ల ట్రక్కులు, ప్రభుత్వ కీలక ఆస్తులే లక్ష్యంగా దాడికి ఎ÷-లాన్ చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే వీరంతా రాజకీయ ప్రముఖుల ఇళ్లు, ప్రముఖ సంస్థల వద్ద రెక్కీ నిర్వహించారని.. ఆ సమాచారాన్ని పాకిస్థానీ హ్యాండ్లర్లకు పంపారని తెలిపారు. ఘజియాబాద్, అలీగఢ్, లక్నోతోపాటు ప్రముఖ ప్రదేశాల్లో వీరంతా సర్వే చేశారని పోలీసులు పేర్కొన్నారు.

# కెపిహెచ్బి కాలనీలో వాసన్ ఐ కేర్, ఏషియన్ డెంటల్, సోరియాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కేపిహెచ్బి కాలనీ సిక్స్త్ పేజ్ అబ్దుల్ కలాం పార్కు వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి ఆధ్వ ర్యంలో వాసన్ ఐ కేర్, ఏషియన్ డెంటల్, సోరియాస్ హాస్పిటల్స్ వారి సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో కంటి పరీక్షలు, దంత పరీక్షలు, జనరల్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 250 మంది కాలనీవాసులు ఈ మెడికల్ క్యాంపుని వినియోగించుకోవడం జరిగింది. ఈ సంద ర్భంగా సాయిబాబు చౌదరి మాట్లాడుతూ అందరూ కూడా ఎప్పటి కప్పుడు మెడికల్ శకపుల్ ద్వారా తమ ఆరోగ్య పరిరక్షణ చేసుకో వాలని అదేవిధంగా కరోనా తర్వాత ఎక్కువ శాతం ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అంతేకాకుండా ఎక్కువ శాతం క్యాన్సర్ లక్షణాలు ఉంటున్నాయని దయచేసి అందరూ కూడా హెల్త్ క్యాంపు ద్వారా క్యాన్సర్ పరీక్షలు కూడా చేయించుకోవాలని గత రెండు సంవత్సరాలుగా సాయిబాబా చౌదరి నిర్వహిస్తున్న బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ వారి సౌజన్యంతో క్యాన్సర్ పరీక్షలు చేయించడం జరుగుతుంది. కాబట్టి పరీక్షలు అందరూ కూడా చేయించుకోవాలని ప్రతి ఒక్కరూ భయంతో కాకుండా బాధ్యతతో తమ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రామారావు, కాలనీ సెక్రటరీ ప్రసాద్, మాజీ అధ్యక్షులు కోటేశ్వరరావు, జయప్రకాష్, చిలుకూరి గోవిందరాజులు, రమణ రావు, కాజా నవీన్, లైన్ రేఖ, వీరన్న బాబు, రాము, శ్రీనివాసరావు, సత్య, త్రినాథ్, వాసిరెడ్డి ప్రదీప్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్ షిప్స్ పై హైకోర్టు తీర్పు పై నిరసన తెలిపిన విద్యార్థి సంఘాలు

### - ఉస్మానియా ఐక్య విద్యార్థి సంఘాలు

ఏ ఎం న్యూస్, ఓయూ:



రాష్ట్ర అత్యున్నత న్యాయంస్థానం అయినటువంటి హై కోర్ట్ పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ పై విద్యార్థి వ్యతిరేకం తీర్పు ఇవ్వడం చాలా దుర్మార్గమైన చర్య అని ఉస్మానియా యూని వర్సిటీ విద్యార్థి సంఘాలు తీవ్రంగా మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీ లోని ఆర్ట్స్ కళాశాల ఆవరణలో బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ ఆధ్వ ర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య విద్యార్థి సంఘాలు మాట్లాడుతూ రాష్ట్ర లో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్రములో sc, st, bc, మైనారిటీ విద్యార్థులు ఉన్నతమైన చదువులు చదువు తున్న వారు ఫీజు రియంబర్స్ మెంట్ పై ఆధారపడి ఉన్నారు. ఇప్పటి వరకు ప్రభుత్వం విడుదల చేయకపోవడం పేద విద్యార్థుల పట్ల మరణం శాసనంగా మారింది అని వారు తెలిపారు. దీనిపై ప్రైవేట్ కళాశాల యాజమాన్యంలు కోర్ట్‌ను సంప్రదించగా హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఇచ్చే పరిస్థితిలో లేదు అని మీరే విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసిన తర్వాత విద్యార్థులకి ఖాతా లో వేయండి అని తీర్పు ఇవ్వడం రాష్ట్రము లోని sc, st, bc, మైనారిటీ విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయడం అని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పేద విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో ఉంచుకొని ఫీజు రియంబర్స్ మెంట్ ను విడుదల చేయాలని వారు డిమాండ్ చేసారు. హైకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలి అని, రాష్ట్ర ప్రభు త్వంకి ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేసే విదంగా నోటీసులు ఇవ్వాలి అని వారు తెలి పారు. రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల భవిష్యత్ ను నాశనం చేసే విదంగా చర్యలు తీసుకుం టుంది అని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయని పక్షంలో విద్యార్థి సంఘాలు త్వరలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తాయి అని వారు తెలిపారు ఈ కార్యక్ర మంలో AMSA ఓయూ అధ్యక్షులు నామ సైదులు, బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మన బోయిన సైదులు యాదవ్, విద్యార్థి నాయకులు ఆవుల శ్రీధర్ యాదవ్, కోల శేఖర్, వెంకట అరుణ్ కుమార్, కంబాల పల్లి మహేష్, శివ యాదవ్, ప్రభాకర్, శశికాంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి వేడుకలు..

ఏ ఎం న్యూస్, నాచారం :



యంగ్ మెన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు..

## హనుమాన్ జయంతి వేడుకలు విజయవంతం

### - పోలీసులకు దేవస్థానం కృతజ్ఞతలు..

ఏ ఎం న్యూస్ /హైదరాబాద్:



నామాల గుండు శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా, విజయవంతంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమాలను దేవస్థానం చైర్మన్ కాచం రాము, ధర్మకర్తలు అరుణ్ కుమార్, మున్నూరు చందు, ప్రతాప్ కుమార్, శ్యామల్ రమణి, సాయి కుమార్, నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గడ్డం అశోక్ మిత్రుల సహకారంతో అన్నదానం కార్య క్రమం నిర్వహించగా, భజరంగ్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మహా రథయాత్ర భక్తి వాతావరణంలో అంగరంగ వైభవంగా జరిగింది. వేడుకలు శాంతియుతంగా నిర్వహించడానికి సహకరించిన పోలీస్ శాఖకు దేవస్థానం ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక చిలుకలగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణకు చైర్మన్ కాచం రాము శాలువా కప్పి సత్కరించారు. అనంతరం సీఐ రామకృష్ణ మాట్లాడుతూ, స్థానిక ప్రజలతో సమన్వయంతో ముందుకు సాగుతూ, సమాజానికి మేలు చేసే కార్యక్రమాలను కలిసికొనసాగిద్దామని సూచించారు. ఈకార్యక్రమంలో రాచమల్ల కృష్ణ మూర్తి, ఏ.ఎస్ భాస్కర్ గిరి, ధనుష్ బాబు, కనకట్ల హరి, అంబాల రాజు, సంపత్, సందీప్ పాల్గొన్నారు.

### జయంతి ఉత్సవాల సందర్భంగా

## ఆలయంలో ప్రత్యేక అలంకరణలు

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:



శ్రీ సాయిబాబా సమేత శ్రీ బాలాంజనేయ స్వామి దేవాలయంలో జయంతి ఉత్సవా లను పురస్కరించుకుని ఘనంగా ప్రత్యేక అలంకరణలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణాన్ని పూలతో, పండ్లతో, వివిధ రకాల ధనాలంకరణలతో అద్భుతంగా అలంకరించారు. ఈ సందర్భంగా దేవాలయం మొత్తం భక్తి శ్రద్ధలతో కళకళలాడుతూ, దర్శనార్థం వచ్చిన భక్తులను ఆకట్టుకుంది. ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఈ కార్యక్రమంలో శాశ్వత ట్రస్ట్ చైర్మన్ నాగులూరి సాయిబాబా గారు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. కమిటీ సభ్యులు కూడా చురుకుగా పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. ఉత్సవాల నిర్వహణలో ప్రతి అంశాన్ని శ్రద్ధగా నిర్వహించడం ద్వారా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలు భక్తి భావనను మరింత పెంపొందించడంతో పాటు స్థానికంగా ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.




## ఘనంగా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జనంపల్లి పురందర్ రెడ్డి జన్మదిన వేడుకలు...

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శేర్లింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ పిఏసి చైర్మన్ అధ్యక్షులు పురంధర్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత్ సంజీవరెడ్డి ఆర్ కార్తీక్ రావు మల్లయ్య కాశీనాథ్ యాదవ్ ఈ రాజేందర్ పటేల్ అభినందనలు తెలిపారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పురందరెడ్డి మిత్రబృందము సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు స్నేహితులు కమిటీ సభ్యులు సమక్షంలో అధ్యక్షుల వారికి గండ పెండారం చేతికి కడియం బహూకరించారు. మా అధ్యక్షులు చేయుచున్న సేవలకు గుర్తించి కాలనీ సమస్యలు గానీ మా సమస్యలు గానీ ఎల్లప్పుడూ మాకు అందుబాటులో ఉండి మా సమస్యలు పరిష్కరిస్తూ మాకు అన్ని విధాల సాయ సహకారాలు అందిస్తూ ఉన్న మా మిత్రుడు జనంపల్లి పురేందర్ రెడ్డి కి మేము అందరమూ కలిసి గండపెం డారం కంకణం బహుకరించడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమం జి ప్రసాద్ వి తాండవ కృష్ణ సమక్షంలో అధ్యక్షుల వారికి గండపెండారం బహుకరించాం అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీధర్, సూర్యనారాయణ, మూర్తి, నాగేందర్ రెడ్డి, సీకే రెడ్డి, అరవింద్ కుమార్, గ్రానైట్ సూర్యనారాయణ, టైగర్, పురుషోత్తం, కిషోర్, సునీల్, లక్ష్మీనారాయణ, కె.వి. రావు, సతీష్, నాని, రిత్విక్, రోహిత్, జగదీష్ కుమార్ రవీందర్ నాయక్ అనసూయమ్మ వేద పండితులు కిరణ్ పంతులుగ పత్రిక సోదరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## కూకట్పల్లిలో జరిగే అభివృద్ధి పనులో రాజీ పడే ప్రసక్తే లేదు

### - టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



కూకట్పల్లిలో జరిగే అభివృద్ధి పనుల విషయంలో ఎక్కడా రాజి పడబోమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం అయన స్థానిక నాయకులతో కలిసి నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల విషయమై జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిశారు. ఇప్పటికే ప్రారంభమై కొనసాగుతున్న పనులతో పాటు జేఎన్టీయూ చౌరస్తా వద్ద స్కైవాక్ మూసాపేట వై జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ పనులు సఫ్దర్ నగర్ లోని హిందూ స్మశాన వాటిక ప్రారంభోత్సవం రాజు కాలనీలోని స్థలాన్ని కమ్యూనిటీ హాల్ కే కేటాయించాలని ఈ ఎస్ ఐ కి ఇవకూడదనీ రమేష్ చౌహాన్ ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఆయన ప్రారంభించాల్సిన, అనుమతి పొందిన పనులను వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు.

## ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు లక్ష్మీనారాయణను సన్మానించిన ఆవుప రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గుప్తా..

ఏ ఎం న్యూస్, కూకట్పల్లి :



ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా గెలుపొందిన అమరవాది లక్ష్మీనారాయణను శనివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు మల్లిపెద్ది శంకర్ ,ఇతర కమిటీ సభ్యులు నేతలతో కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తన గెలుపు కోసం పని చేసిన అవోపా రాష్ట్ర అధ్యక్షుడు ఇతర సభ్యులు ఇకముందు తాను చేయబోయే ఆర్యవైశ్యుల అభివృద్ధి లోను సహకరించాలన్నారు. అనంతరం అవోపా శంకర్ మాట్లాడుతూ తెలంగాణ లో అవోపా ఆర్యవైశ్య మహాసభ అనుభంద సంస్థలా పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోల శ్రీధర్, జోనల్ చైర్మన్ అగీర్ అశోక్ కుమార్, రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు మనోహర్రావు, ప్రధాన కార్యదర్శి దుబ్బ అనిల్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ శివకుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ నాగేంద్రయ్య రంగారెడ్డి జిల్లా అర్బన్ టు అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, ఫైనాన్స్ సెక్రటరీ ఇడుకుల లింగయ్య, ఆర్కే పురం అధ్యక్షుడు గట్టు హరీష్, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ , శంకర్, పుప్పాలగూడ యూనిట్ అధ్యక్షుడు దారం వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం ఏసుక్రీస్తు పునరుత్తానాన్ని పురస్కరించుకొని ఏటా హోలీ శనివారం రోజున క్రైస్తవ సంఘాలు కలిసి నిర్వహించే ఒక భారీ శాంతి ర్యాలీ. ఈ ర్యాలీలో వేలాది మంది భక్తిశ్రద్ధలతో క్రీస్తు ప్రేమ సందేశాన్ని చాటుతు ఐక్యతను ప్రదర్శిస్తూ సాగుతారు. అటువంటి రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి వివిధ చర్చిల పాస్టర్ల ఆహ్వాన మేరకు శనివారం జూబ్లీహిల్స్ నియో జకవర్గ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్, బీసీ జెసి చైర్మన్ వి.చిన్న శ్రీశైలం యాదవ్, ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రేమ సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు ప్రార్థనలు చేసుకుంటూ బైక్ ల మీద జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని కొన్ని డివిజన్లో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంజయ్ గౌడ్ ( యూసఫ్ గూడా డివిజన్ ) పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకురాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంజయ్ గౌడ్ ఏర్పాటుచేసిన( యూసఫ్ గూడా చెక్ పోస్ట్ వద్ద ) స్టేజి వద్దకు రాగానే అందరూ ఆగి వారి ఏర్పాటుచేసిన ఉచిత మంచినీరు ను తీసుకొని ముందుకు సాగారు.

## జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే సూచనలతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన మల్లికార్జున్ యాదవ్ వారి టీం..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :




తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృష్ణ నగర్ పూర్ణ టిఫిన్ సెంటర్ రోడ్ లోని కమ్యూనిటీ హాల్‌లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ సూచనలతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు సోషల్ వర్కర్, శ్రీకృష్ణ నగర్ నివాసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మనసున్న మనిషి మల్లికార్జున్ యాదవ్. ఈ కార్యక్రమం మల్లికార్జున యాదవ్ వారి టీం తో ఘనంగా ప్రారంభించారు. ఈ సం దర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లా డుతూ సాధారణ ఆరోగ్య పరీక్షలు, వివిధ వైద్య పరీక్షలు వంటివి ఈ ఉచిత వైద్య శిబిరంలో చేస్తా రని శ్రీకృష్ణ నగర్, చుట్టుపక్కల ప్రాంతాల నివాసితులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కొని, ఉచిత వైద్య సేవలను పొందాలని ఏ. ఎం న్యూస్ మీడియా ద్వారా కొరు తున్నామని అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడానికి మల్లికార్జున్ యాదవ్ తో పాటు స్థానిక సమస్యలు తెలిసిన గంటా దినేష్ కుమార్, లక్ష్మణ్, గోపాల్ నాయుడు, సాయి కృష్ణ యాదవ్, సిద్దు, సంపత్‌లు ఉన్నారు. గంట దినేష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఇటువంటి సామాజిక సంక్షేమ కార్యక్ర మాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజల సహకారం కూడా ఉం డాలని అన్నారు. డాక్టర్. అశ్రీతా వైద్య సేవలు అందిస్తారని, వారి టీం సభ్యులు వారికి సహాయ సహకా రులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో హారతి యాదవ్‌తో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ప్రేమానురాగాలకు ప్రతీక ‘రన్ ఫర్ జీసస్”..

### - మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు..

ఏ ఎం న్యూస్, జూబ్లీహిల్స్ :



జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్మిక నగర్ చర్చిలో జరిగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వెంగల్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు. ఈ కార్యక్రమంలో చర్చికి సంబంధించిన పాస్టర్లు పాల్గొని కార్యక్ర కమానికి వచ్చిన అందరికీ ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న దేదీప్య విజయ్ రావుకి శాలువా తో ఘనంగా సన్మానించారు చర్చి పాస్టర్లు. ఈ సందర్భంగా దేదీప్య విజయ రావు మాట్లాడుతూ క్రైస్తవ్యం అనేది సన్మార్గం అని, రన్ ఫర్ జీసస్ అనేది ప్రేమాను రాగాలకు ప్రతీక అని చాటడం అన్నారు. దేదీప్య విజయ్ రావు వెంట స్థానికులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు చేయండి..

### - అధికారులను కోరుతున్న ఫేస్ వన్ వాసులు..

ఏ ఎం న్యూస్, పటాన్చెరు :



చీకటి సమయంలో రాత్రిపూట లింగంపల్లి నుంచి బయలుదేరి తెల్లాపూర్ దాటిన తర్వాత ఉస్మాన్ నగర్ రోడ్‌లో ఫేస్ వన్(1) ముందుగా ఫేస్ టూ(2) కొల్లూరు గ్రామ ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఉన్న దారిలో వీధిలైట్లు లేవని, ఈ ప్రాంతంలో వీధిలైట్లు లేకపోవడం వల్ల ఆక్సిడెంట్లు గురై ప్రయాణికులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయని, వీధిలైట్లు లేకపోవడం వల్ల ఇక్కడ జరిగిన యాక్సిడెంట్లు వలన కాలు,చెయ్యి తో పాటు వివిధ సమస్యలకు గురై ఇబ్బందులు పాలైన సందర్భాలు చాలా ఉన్నాయని సంబంధిత అధికారులు ఈ సమస్యను పట్టించుకోని వీధిలైట్లు ఏర్పాటు చేయాలని డబల్ బెడ్ రూమ్ ఫేస్ వన్ వాసులు కోరుతున్నారు.

## హనుమాన్ జయంతి వేడుకల్లో పాల్గొన్న డిసిసి అధ్యక్షులు దీపక్ జాన్..

ఏ ఎం న్యూస్, ఓయూ:



శాంతినగర్ లో ఈగల్ సాయి ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిం చారు ఈ వేడుకల్లో క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్, డీసీసీ అధ్యక్షులు దీపక్ జాన్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం ముఖ్య అతిధు లుగా హాజరైనారు. హనుమాన్ కు ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ సాయి టీం మెంబెర్స్, స్థానికులు పాల్గొన్నారు.

# రాముడు, పరశురాముడు..రెండూ రణ్‌బీర్ కపూరే

## ద్విపాత్రాభినయం గురించి వెల్లడించిన రణ్‌బీర్

ప్రకటించిన నాటినుంచే అందరి దృష్టిని ఆకర్షిస్తోంది 'రామాయణ'. ఇటీవల దీని టీజర్ విడుదలై మంచి స్పందనను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి రణ్‌బీర్ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఇందులో ఆయన ద్విపాత్రాభినయం చేసినట్లు తెలిపారు. ఇందులో రణ్‌బీర్ శ్రీరాముడితో పాటు పరశురాముడి పాత్రను కూడా పోషిస్తున్నట్లు స్వయంగా వెల్లడించారు. 'శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడు. ఈ సినిమాలో శ్రీరాముడితో పాటు పరశురాముడిగా కూడా నటించే అవకాశం రావడం నిజంగా నా అదృష్టంగా భావిస్తున్నా. ఇలాంటి సినిమాల్లో నటించేటప్పుడు బాడీ లాంగ్వేజ్ మాత్రమే కాదు.. ఆ పాత్రల వెనక ఉన్న ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకోవడం ముఖ్యం. 'రామాయణ' చిత్రీకరణకు ముందు ఏడాది పాటు ఆ పాత్రల గురించి బాగా తెలుసుకున్నానని రణ్‌బీర్ తెలిపారు.ప్రస్తుతం 'రామాయణ'కు సంబంధించిన మరో వార్త కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమా కోసం ఓ ఓటీటీ సంస్థ భారీ డీల్‌కు ముందుకు వచ్చిందిట. కానీ, నిర్మాత నమిత్ మల్హోత్రా ఆ డీల్‌ను తిరస్కరించినట్లు తెలుస్తోంది. రెండు భాగాలకు కలిపి ఓటీటీ సంస్థ రూ.1000 కోట్లకు అడగ్గా.. ఆయన దాన్ని తిరస్కరించారట. ఈ డిజిటల్ హక్కుల విషయంలో ఆయన 'ధురంధర్' చిత్రబృందం వ్యూహాన్ని అనుసరించాలని చూస్తున్నట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. మొదట పార్ట్ వన్‌తో డీల్ కుదుర్చుకుని అది విడుదలైన తర్వాత దానికి వచ్చిన స్పందనను బట్టి రెండో భాగానికి ఒప్పందం కుదుర్చుకోవచ్చని నిర్మాత భావిస్తున్నట్లు సమాచారం. రూ.4000 కోట్లతో అత్యంత భారీ బ్జడెట్‌తో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ పూర్తయింది. ప్రస్తుతం దాని వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మొదటి పార్ట్ ఈ ఏడాది దీపావళికి, రెండోది 2027 దీపావళికి విడుదల కానున్నాయి. తాజాగా ఈ సినిమా రన్‌టైంకి సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఇటీవల అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో హాలీవుడ్ మీడియాతో 'రామాయణ్' సినిమా విశేషాలను పంచుకుంటున్న సమయంలో.. రణ్‌బీర్ కపూర్ అతడికి తెలియకుండానే సినిమా రన్‌టైం గురించి



నోరు జారడు. ఈ సినిమా గురించి రణ్‌బీర్ మాట్లాడుతూ.. దాదాపు 6 గంటల ఎపిక్ విజువల్స్‌తో ఈ సినిమా రాబోతుంది. రామాయణం అనేది ఒక మహా కావ్యం. దీనిని ఏమాత్రం కుదించకుండా, ప్రతి కీలక ఘట్టాన్ని అద్భుతంగా వెండితెరపై ఆవిష్కరించేందుకే మేకర్స్ ప్లాన్ చేస్తున్నారని రణ్‌బీర్ తెలిపాడు.

# ఎల్లమ్మ కథకు దేవిశ్రీ అయితేనే సరిపోతాడు

## క్లారిటీ ఇచ్చిన దర్శకుడు బలగం వేణు



'బలగం' సినిమాతో ప్రేక్షకుల హృదయాలను హత్తుకున్న దర్శకుడు వేణు ఎల్దండి తన తదుపరి ప్రాజెక్ట్ 'ఎల్లమ్మ'తో మరోసారి భారీ అంచనాలను సృష్టిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ పాన్ ఇండియా చిత్రంపై ఇప్పటికే ఇండస్ట్రీలో హాట్ టాపిక్ నడుస్తోంది. ఈ సినిమాలో హీరోగా నాని, నితిన్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ వంటి స్టార్స్ నటిస్తారని గతంలో ప్రచారం జరిగింది. అయితే అందరినీ ఆశ్చర్యపరుస్తూ, దర్శకుడు వేణు ఈ పాత్ర కోసం దేవి శ్రీ ప్రసాద్‌ని ఎంపిక చేశారు. ప్రపంచవ్యాప్తంగా సంగీత దర్శకుడిగా గుర్తింపు పొందిన దేవి శ్రీ ప్రసాద్ ఈ చిత్రంతో హీరోగా కొత్త ప్రయాణం ప్రారంభించ బోతున్నారు. ఇది ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై వస్తున్న సందేహాలకు దర్శకుడు వేణు క్లారిటీ ఇచ్చారు. సినిమాలో తీసుకునే ప్రతి నిర్ణయం కథకు అనుగుణంగానే ఉంటుంది. 'ఎల్లమ్మ' కథకు ఒక ప్రత్యేకమైన బాడీ లాంగ్వేజ్ ఉన్న వ్యక్తి కావాలి. మొదట వేరే నటులను అనుకున్నా? కథ మారుతూ ఉండటంతో దేవి శ్రీ ప్రసాద్ అయితేనే సరిపోతారని భావించాం అని తెలిపారు. కథలోని సహజత్వం , భావోద్వేగాలను ప్రేక్షకులకు బలంగా చేరవేయడానికి దేవి సరైన ఎంపికగా కనిపించారని ఆయన వివరించారు. బలగంతో గ్రామీణ భావోద్వేగాలను అద్భుతంగా చూపించిన వేణు? 'ఎల్లమ్మ'లో కూడా అదే మట్టి వాసనను తెరపై ఆవిష్కరించబోతున్నారు. ఈ సినిమా కూడా ఎమోషనల్ డ్రామాగా ఉండబోతుందని సమాచారం. సంగీత దర్శకుడిగా ఎనలేని క్రేజ్ సంపాదించిన దేవి శ్రీ ప్రసాద్‌ని నటుడిగా ఎలా చూపిస్తారు? ఆయన పాత్రలో ఎంతవరకు ఒదిగిపోతారు? అన్న ఆసక్తి అభిమానుల్లో పెరుగుతోంది. టాలీవుడ్‌లో కొత్త ప్రయోగాలలు ఎప్పుడు అందరిలో ఆసక్తిని కలిగిస్తుంటాయనే విషయం మనకు తెలిసిందే. ఈ క్రమంలో వేణు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్ ప్రేక్షకుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# రామాయణం మూలకథ నుంచి తప్పకోరాదు

## ఆదిపురుష్ తప్పలను రామాయణలో చేయరాదు



ప్రభాస్ కథానాయకుడిగా ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాపై దేశవ్యాప్తంగా తీవ్ర స్థాయిలో వ్యతిరేకత వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా డైరెక్టర్ నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణ్' టీజర్‌పై దివంగత నటుడు దారసింగ్ కుమారుడు, నటుడు విందు దారసింగ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇటీవల విడుదలైన రామ టీజర్‌లో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడి లుక్ అద్భుతంగా ఉందంటూ ప్రశంసించిన ఆయన.. అదే సమయంలో మేకర్స్‌కు ఒక సున్నితమైన హెచ్చరిక చేశాడు. రామాయణం వంటి పవిత్ర కావ్యాన్ని తెరకెక్కించేటప్పుడు మూల కథ నుంచి ఏమాత్రం పక్కకు జరిగినా ప్రేక్షకులు అస్సలు ఒప్పుకోరని ఆయన స్పష్టం చేశాడు. దిగ్గజ నటుడు దారసింగ్.. గతంలో రామానంద్ సాగర్ రూపొందించిన 'రామాయణ్' సీరియల్‌లో హనుమంతుడి పాత్రలో జీవించి ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేశారు. ఆ జ్ఞాపకాలను గుర్తుచేసుకున్న విందు మాట్లాడుతూ.. రామాయణ్ టీజర్ చాలా అద్భుతంగా, ఎంతో అందంగా ఉంది. అయితే ఇక్కడ ఒక కఠినమైన నియమం ఉంది. రామానంద్ సాగర్ గారు తీసిన రామాయణం మనందరి హృదయాల్లో, మనస్సుల్లో బలంగా నాటుకుపోయింది. అది ఒక చరిత్ర, ఎప్పటికీ నెంబర్ వన్. ఇప్పుడు రాబోతున్న సినిమా ఆ స్థాయిని అందుకుంటే మాత్రం రికార్డులను తిరగరాసే సూపర్ హిట్ అవుతుంది. కానీ కథలో అనవసర మార్పులు చేసినా, పాత్రలను మరీ భయంకరంగా అసురుల తరహాలో చూపించినా జనాలు అస్సలు అంగీకరించరు అని విందు పేర్కొన్నాడు. గతంలో వచ్చిన 'ఆదిపురుష్' సినిమాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు నేను చూసిన దాన్ని బట్టి తివారీ గారి 'రామాయణ్' చాలా మెరుగ్గా కనిపిస్తోంది. అసలు ఆదిపురుష్‌లో ఏం చూపించారో నాకే అర్థం కాలేదు. ఆ ట్రైలర్ చూసినప్పుడే ఆ సినిమా ఫ్లాప్ అవుతుందని నాకు అర్థమైపోయిందన్నారు.

**mana Cinemalu**

# 10న విడుదలవుతున్న డెకాయిట్ ట్రైలర్ విడుదల చేసిన చిత్ర బృందం




అడివి శేష్ హీరోగా రానున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' షానీల్ డియో దర్శకత్వం వహించిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించారు. ఏప్రిల్ 10న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళ పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టిందన్నారు.

# దురంధర్ -2 నుంచి జైయే సజనా ఫుల్ వీడియో సాంగ్



బాలీవుడ్ స్టార్ దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన బ్లాక్‌బస్టర్ స్పై థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' నుంచి 'జైయే సజనా' ఫుల్ వీడియో సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. సినిమాలో రెహమాన్ డెకాయిట్ మరణానంతరం వచ్చే ఈ ఎమోషనల్ సాంగ్.. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికగా విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత శాశ్వత్ సచ్‌దేవ్ అద్భుతమైన సంగీతాన్ని అందించగా.. పంజాబీ పాప్ సింగర్ జాస్మిన్ శాండ్లాస్, ప్రముఖ సూఫీ గాయకుడు సతీందర్ సర్తాజ్ కలిసి ఈ పాటను ఎంతో హృద్యంగా ఆలపించారు. ముఖ్యంగా ఈ పాటలో సతీందర్ సర్తాజ్ పాడిన 'సాను సరియాన్ విసర్ గైయాన్ రహ్వాన్, వే కెహ్డే పాసే జైయే సజ్జనా' అనే పంజాబీ లిరిక్స్ ప్రస్తుతం ఇన్‌స్టాగ్రామ్ రీల్స్‌లో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు ఈ పాట యూట్యూబ్‌లో తాజాగా టాప్ 2 ట్రెండింగ్‌లో ఉంది.